విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 16, ఆగస్టు 2023

కమ్యూనిస్టు పోరాట ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర-గుంతకల్లు : సిపిఐ కార్యాలయంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ , నియోజకవర్గ కార్యదర్శి ఎం. వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. జండా వందన కార్యక్రమం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేవరగుడి జగదీష్ చేతుల మీదుగా ఆవిశ్కరించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ. 77వ స్వతంత్ర వేడుకలను మనమందరం కూడా భారతదేశ వ్యాప్తంగా కులాలు, మతాలు లేదా ప్రాంతాలు తేడా లేకుండా అన్ని వర్గ ప్రజలు స్వతంత్రం వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నాం అంటే ఈ స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన చరిత్ర మన కమ్యూనిస్టు పార్టీకి ఘనమైన చరిత్ర ఉందన్నారు. స్వతంత్రం ఉద్యమంలో ఎంతోమంది అతివాదులుగా ఉంది కమ్యూనిస్టులు బ్రిటిష్ వారితో పోరాడి స్వతంత్రం కోసం పోరాడే ప్రాణ త్యాగాలు చేసినారు అందులో భాగంగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా శాంతియుత ఉద్యమాలు కాదు గాంధీ తరహాలో విరోచితమైన పోరాటాలు అవశకమని కమ్యూనిస్టు పార్టీ మొట్టమొదట 1925 మన పార్టీ స్థాపించడం స్వతంత్రం కోసం పోరాడింది దురదృష్టవశాత్తు స్వసంత్రం పోరాటంలో ఏమాత్రం కూడా భాగస్వాములు కానటువంటి స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి అనుకూలంగా వ్యవహరించి నటువంటి ఆర్ఎస్ఎస్ బిజెపి పార్టీల వారు ఈరోజు భారతదేశంలో అధికారంలో వచ్చినారు అంటే చాలా విచారకమైన విషయం ఎందుకంటే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన పార్టీలు ఈరోజు బలహీనపడ్డాయి బ్రిటిష్ వారికి అనుకూలంగా వ్యవహరించి బిజెపి పార్టీ ఈరోజు అధికారంలోకి వచ్చి పార్లమెంటులో అత్యధిక పెద్ద పార్టీగా ఆవిర్భవించింది స్వసంత్రం కోసం త్యాగాలు లేని పార్టీ బ్రిటిష్ వారికి అనుకూలంగా ఉన్న పార్టీ బిజెపి ఆర్ఎస్ఎస్ అందువలన ఈరోజు బ్రిటిష్ యొక్క వారి తరహాలోనే వీరి పాలన కొనసాగుతుంది అన్నారు. మనిషి దోచుకునే స్వభావం ఉన్నటువంటి పరిపాలన ఉన్నందు వలననే భారతదేశ వెనకబడింది అన్నారు. ముఖ్యంగా కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నా చైనా ఈరోజు స్వసంత్రం వచ్చిమనతో పాటేనే అయినా వాళ్ళ దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ గా ఆర్థికంగా నిలబడింది సైన్యంలో బలపడింది, పేదరికం లేకుండా ఆర్థిక అసమానతలు లేకుండా చేసింది చైనా అన్నారు. ఓట్ల కోసం హిందువులను రెచ్చగొట్టి ఇతర మతస్తులను మధ్య ఘర్షణలను జరిగే విధంగా రెచ్చగొడుతున్నారు అందుకోసమే భారతదేశం మరోసారి సవాళ్లు ఎదుర్కొంటుంది అన్నారు. జాతి ఫలాలు అందరికీ అందే విధంగా కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు చాలా కష్టపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప ,సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి మండల అధ్యక్షులు ఓబులేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర ,జనసేన రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గంవినోద్, సెల్ షాప్ నాయకులు దౌలా, షబ్బీర్, నాగేంద్ర, ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య ,పాత గుంతకల్లు హమాలి, మిల్లు హమాలీలు, ట్రాన్స్పోర్ట్ అమాలీలు, సిపిఐ నాయకులు ఆటో సూరి ,నూర్ మొహమ్మద్, నందు,రవి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి శిక్షణా సమ్మేళనాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఉద్యోగ,కార్మిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వైఖరి వీడాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ హెచ్చరించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవీంద్ర నాథ్ సహా, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా అనంతపురం జిల్లాలో జరిగే శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వాలు మాత్రం వారి సంక్షేమం మరిచారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగులకు,కార్మికులకు ఇచ్చిన హామీలు ఏఒక్కటి నెరవేర్చిన పాపానపోలేదని విమర్శించారు. అవుట్సోర్సింగ్,కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకపోగా కనీస వేతనాలు సైతం ఇవ్వడం లేదని ఏకరువు పెట్టారు.ఉద్యోగులకు 11 వ పి ఆర్సి లో అన్యాయం చేశాడని సీఎం జగన్ కు గ్రహణం పట్టే రోజులు దగ్గర పడ్డాయని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఉద్యోగ కార్మిక వర్గాల సమస్యలపై ఏఐటియుసి ఆధ్వర్యంలో దశలవారి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,కార్యనిర్వాహక అధ్యక్షుడు కృష్ణుడు,కార్యదర్శులు శ్రీనివాసులు,రాజు,ఈశ్వరయ్య,నాయకులు నాగవేణి, శ్రీనివాసులు, నారాయణ, హరికృష్ణ, అక్బర్,వేణు, శివకృష్ణ, నర్సయ్య,బుడేన్,రాజశేఖర్,భాషా తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉత్సాహంగా పనిచేయాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఎస్పీ కె.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన మరియు పోరాడిన త్యాగధనులను అదనపు ఎస్పీ గుర్తు చేశారు. నివాళులు అర్పించి వారి త్యాగాలను వివరించారు. అమరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, నాగభూషణరావు, హనుమంతు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి శంకర్, డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథ చౌదరి, సెబ్ సి.ఐ నరసానాయుడు, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐలు, పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం రేంజ్ కార్యాలయంలో..

అనంతపురం రేంజ్ కార్యాలయంలో డి.ఐ.జి శ్రీ ఆర్ ఎస్ అమ్మిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రేంజ్ పరిధిలోని ప్రజలకు, పోలీసులకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మరియు శ్రమించిన మహాత్ములందరినీ స్మరించుకుంటూ త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అభివృద్ధే లక్ష్యం : మంత్రి పెద్దిరెడ్డి

- అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో సంపూర్ణాభివృద్ధే లక్ష్యంగా, అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మరియు రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా ఇంచార్జి మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ యం.గౌతమి, డిఐజి ఆర్.ఎస్.అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా ఇంచార్జి మంత్రి స్వీకరించారు. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టి, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సందేశాన్ని అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ శుభదినాన జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్న జిల్లా మంత్రివర్యులకు, ప్రభుత్వ విప్ లకు, పార్లమెంటు సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, ఇతర ప్రజా ప్రతినిధులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు. జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్.పి., ప్రభుత్వ అధికారులకు, రాజకీయపక్షాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకర్లు, మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధి పథంలో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడానికి కృషి చేయాలని, మీ అందరికీ విజ్ఞప్తి చేస్తూ అందరికీ మరోసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

తరువాత వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై శకటాలను ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉన్నతాధికారులకు, వివిధ శాఖల డివిజన్ అధికారులు, సిబ్బందికి మంత్రి ప్రశంసాపత్రాలను అందజేశారు. స్టాల్స్ లను మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు సందర్శించి ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని అభినందించారు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎంపీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారుల పాల్గొన్నారు.

ఎస్సై ఆంజనేయులకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం

విశాలాంధ్ర-రాప్తాడు: మండల సబ్ ఇన్స్పెక్టరుగా విధులు నిర్వర్తిస్తున్న పీవై ఆంజనేయులుకు 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమిరెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు చేతులమీదుగా ఉత్తమ ప్రశంస సేవా పత్రాన్ని అందుకున్నారు. శాంతి భద్రతలతోపాటు కేసులు పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ చూపారని కొనియాడారు.

బాలికల విద్యాభివృద్ధికి కెనరా బ్యాంకు తోడ్పాటు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: డి.హొన్నూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. కెనరా బ్యాంకు వారు ప్రతి సంవత్సరం బాలికలకు కెనరా విద్యాజ్యోతి ద్వారా రూ.22500/- స్కాలర్ షిప్‌లు అందజేస్తున్నారు. "ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకొని ఉన్నత విద్యను అభ్యాసించాలని, బాలికల విద్యాభివృద్ధికి కెనరా బ్యాంకు తోడ్పాటు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని " బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ హరినాథ్,అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు,గ్రామ సర్పంచ్ శకుంతల రామాంజనేయులు,ఏం.పి. టి.సి లు మనోహర్,శ్రీదేవీ రామకృష్ణ , ప్రధానోపాధ్యాయులు,మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మృతికి ఎస్పీ సంతాపం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనారోగ్యంతో మృతి చెందిన బ్రహ్మసముద్రం పోలీస్ కానిస్టేబుల్ ఉమేష్ (పి.సి నంబర్ 3059) కు మృతదేహానికి మంగళవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కళ్యాణదుర్గం మండలం తిమ్మగానిపల్లికి చెందిన ఉమేష్ 2011 సంవత్సరంలో సివిల్ పోలీస్ గా ఉద్యోగంలో చేరారు. వజ్రకరూరు, గుంతకల్లు జీఆర్పీ, ఆత్మకూరు పోలీసు స్టేషన్లలో పని చేశాడు. ఆరోగ్యం సరిగా లేకపోవడంతో గత 2 నెలలుగా మెడికల్ లీవ్ లో ఉన్నాడు. ఈక్రమంలో ఇతను నిన్న చనిపోయాడు. ఈయనకు భార్య వనిత, కొడుకు రాణా ప్రతాప్ లు ఉన్నారు. అంత్యక్రియల కార్యక్రమంలో బ్రహ్మసముద్రం ఎస్సై పరశురాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , సుధాకర్ రెడ్డి, తేజ్ పాల్ పాల్గొన్నారు.

అమరవీరుల సేవలు మరువలేని

విశాలాంధ్ర-రాప్తాడు: స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలకు తెగించి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన అమరవీరుల సేవలు మరువలేనివని రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు తెలిపారు. రాప్తాడు మండల కేంద్రంలోని 1, 2 సచివాలయాలు, తంగల్ రోడ్డు లో ఉన్న సెయింట్ విన్సెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులతో కలిసి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. పంచాయతీ కార్యదర్శి పెద్ద శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని సంజయ్ నగర్ లో ఉన్న ఓల్డ్ బిసి హాస్టల్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో షిరిడిసాయి స్కిల్ ఔజన్యంతో పట్టణంలోని ఎకో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని ఆదివారం ఎకో సెక్రటరీ ఉస్మాన్ ఒక ప్రకటనలో చెప్పారు. 30 రోజులలో అసిస్టెంట్ బెడ్ సైట్ నర్సింగ్, ఎల్డర్లి కేర్ టేకెన్ కోర్సు ఉచిత శిక్షణను నిర్వహిస్తున్నాము. శిక్షణానంతరం కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్ పంపిణీ చేస్తామ న్నారు. ప్రవేటు సంస్థలలో ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు.

ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు

విశాలాంధ్ర-యడికి: ఆయా శాఖల విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, గనుల, భూగర్భ శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి ,జిల్లా కలెక్టర్ ఎమ్. గౌతమి,ఎస్పీ కె. శ్రీనివాసరావు చేతుల మీదుగా రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రాజ్ కుమార్ , వీఆర్ఓ రమేష్ , కానిస్టేబుల్ సీఎం భూపతిరాజు లు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

హాస్టల్ వార్డెన్ శివారెడ్డికి అవార్డు

విశాలాంధ్ర-పుట్లూరు: అనంతపురం పేరల్ గ్రౌండ్లో జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ గౌతమి,జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పుట్లూరు బిసి హాస్టల్ వార్డెన్ శివారెడ్డి అవార్డు అందుకున్నారు.చింతకుంట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భారతీయ జెండాను ఎగరవేసి మిఠాయిలు పంచుకున్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: సీజనల్ వ్యాధు లయిన దగ్గు, జలుబు, నిమోనియా, డయేరియా, డెంగీ జ్వరా లపై అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు డాక్టర్ గీత భార్గవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. మంగళవారం సింగేపల్లి లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నీరు కాచి చల్లార్చి త్రాగలని,వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమం లో హెల్త్ ఎజుకేటర్ భారతి.సూపర్వైజర్ ఉమాదేవి ,ఆరోగ్య కార్యకర్తలు వెంకట రమణ,ఈశ్వరమ్మ , ఎం ఎల్ హే పి,గౌతమి , ఆశలు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

విశాలాంధ్ర-కూడేరు: కూడేరులోని సీపీఐ కాలనీలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెరుగు సంగప్ప,మండల కార్యదర్శి నారాయణమ్మ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటలు, ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర ఉందన్నారు, ఏనాడూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనని బిజెపి దాని మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ దాని జన్మస్థలమైన నాగపూర్‌లో బిజెపి అధికారంలో వచ్చేవరకు జాతీయ జెండానే ఎగరవేయలేదు అలాంటి బిజెపి దాని అనుబంధ సంస్థలు ఆర్ఎస్ఎస్, బజరంగదళ్ లాంటి మత సంస్థలు దేశభక్తి గురించి మాట్లాడుతూ ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగా అని నినాదమిస్తూ జాతీయ జెండా సిగ్గుపడేలా దేశభక్తిని నటిస్తున్నారని విమర్శించారు. మణిపూర్ సాక్షిగా మహిళలను నగ్నంగా నగర వీధుల్లో ఊరేగిస్తున్నారన్నారు. తండ్రిని చంపి అత్యాచారం చేసి, మతాల మధ్య తెగల మధ్య చిచ్చులు పెట్టి మణిపూర్ మంటల్లో కాలి పోతుంటే రాక్షసానందం పొందిన మత ఉన్మాదులు దేశభక్తి గురించి మాట్లాడడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రభుత్వ గోడలు కూలిపోయే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రమణ, మండల నాయకులు మల్ల రాయుడు,వెంకటేష్, పిరా,భీమన్న,వెంకట్ రాముడు, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఎగిరిన త్రివర్ణ పతాకం

విశాలాంధ్ర-రాప్తాడు: రాజకీయాలకు అతీతంగా మండల పరిధిలోని 16 పంచాయతీల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ పసుపుల హేమావతి, ఎంపీపీ చిత్రెడ్డి జయలక్ష్మి, ఎంపీడీఓ సాల్మన్, వైస్ ఎంపీపీలు, వైసీపీ కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిత్రెడ్డి సత్తిరెడ్డి, మరూరు ఆది సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలోలి తహశీల్దార్ లక్ష్మీనరసింహ, ఈడీటీ విజయ్ కుమార్, ఆర్ఐ హేమావతి పాల్గొన్నారు. ఎస్ఐ పీవై ఆంజనేయులు ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలను సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. వైసీపీ కార్యాలయంలో కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిత్రెడ్డి సత్తిరెడ్డి, జడ్పీటీసీ పసుపుల హేమావతి, ఎంపీపీ చిత్రెడ్డి జయలక్ష్మి, మరూరు ఆది, వైస్ ఎంపీపీలు జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ కార్యాలయంలో కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు, నాయకులు మరూరు గోపాల్, నారాయణస్వామి, గంగలకుంట కిష్ట, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ప్రకాష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు.

స్పెషల్ బ్రాంచి కార్యాలయంలో ..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎస్పీ కె.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం మహనీయులు ప్రాణాలు త్యాగం చేశారని తెలిపారు. త్యాగధనుల ఆశయాలు కొనసాగిద్దామన్నారు. జాతీయ సమైక్యత కోసం పాటు పడదామన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, స్పెషల్ బ్రాంచి సి.ఐ జాకీర్ హుస్సేన్, ఎస్సైలు శ్రీకాంత్, వెంకట కృష్ణ మరియు జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కూడేరు: మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్ ఎంపీడీవో ఆఫీస్ ఎమ్మార్వో ఆఫీస్ లో ఆ యా అధికారులు జండా ఎగరవేశారు. కొర్రకోడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో ..

విశాలాంధ్ర-ఉరవకొండ: స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఉరవకొండలో ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లోనూ విద్యాసంస్థలలోనూ జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ స్వాతంత్ర్య సముపార్జనలో త్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకుంటూ ప్రసంగించారు. ఉరవకొండ సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ జెండాను ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జే. మల్లికార్జున, సిపిఐ పార్టీ నాయకులు తలారి మల్లికార్జున, సుల్తాన్, మహిళా సంఘం నాయకురాలు వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో రూరల్ సీఐ శేఖర్, కోర్టు ముందు జడ్జి మంజుల, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లలిత, తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాహసిల్దార్ హరిప్రసాద్ జెండా ఎగరవేశారు.

వైద్య ఆరోగ్య శాఖలో..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం మంగళవారం జిల్లావైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా .యుగంధర్ జండా ఎగురవేయడం జరిగింది. వైద్య శాఖ సిబ్బంది అంకిత భావంతో ప్రజలకు వైద్యసేవలు అందించాలని కోరారు. కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుజాత, దా చెన్నకేశవులు, డా.అనుపమ దా నారాయణస్వామి డా.మహేంద్రనాథ్, ఇంచార్జి ఏఓ. తారా మోహన్, మలేరియా అధికారి ఓబులు, మాస్ మీడియా అధికారి ఉమాపతి, త్యాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు .

ఉద్యమ అమరవీరులకు జోహార్లు

విశాలాంధ్ర-రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. సిపిఐ.జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున మాట్లాడుతు బ్రిటిష్ వలస పాలకుల నుండి స్వేచ్ఛా స్వాతంత్ర్యం సాధించుకుని డెబ్బై ఆరేళ్ళు గడిచిన అభివృద్ధి చెందిన దేశంగా ఎదగలేదు అన్నారు స్వదేశీ దుష్ట శక్తులు ఆధిపత్యం కోసం సామాజికంగా ఉద్రిక్తతలు సృష్టిస్తూ దేశాన్ని ప్రమాదపు అంచటకు నెడుతున్న ఒకవైపు 77వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొంటున్నాం. మరొకవైపు జాతుల మధ్య విద్వేషం పెచ్చరిల్లి మణిపూర్ తీవ్రసంక్షోభంలోకి నెట్టివేయబడింది. స్వాతంత్ర్యోద్యమ అమరవీరులకు జోహార్లు అర్పించారు జెండా ఆవిష్కరించి జాతీయ జెండాకీ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్, సహాయక కార్యదర్శి గురుస్వామి, సీపీఐ నాయకులు నర్సింహులు, దుర్గన, నగేష్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మంగళవారం ఆయా కార్యాలయాల వద్ద జెండా ఎగరవేసి సెల్యూట్ చేశారు ఘనంగా 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శివ, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి శ్రీలత, ట్రాన్స్కో కార్యాలయంలో ఏ ఈ లక్ష్మి రెడ్డి, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఎంపీ ఈవో వీరాంజనేయులు, వెలుగు కార్యాలయంలో ఏపీ ఎం సురేఖ, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ మల్లికార్జున, బీసీ హాస్టల్లో వార్డెన్ కుళ్లాయప్ప, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి వెంకట్ రెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆంజనేయులు, కస్తూరిబా బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారి మహాలక్ష్మి, ఆయా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు జాతీయ జెండాను ఎగరవేశారు.

ఆర్టీసీ డ్రైవర్‌కు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ సి.నాగరాజు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు డిపో మేనేజర్ బాలాజీ దయాల్ ప్రశంసా పత్రం అందజేశారు. 2023 జనవరి నెల నుంచి జూలై వరకు విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచి మీ విధులకు నిబద్ధతతో డిపో పరిధిలో ఉత్తమ హాజరు కలిగిన డ్రైవర్గా నిలిచి సంస్థ అభివృద్ధికి కృషి చేసినందుకు అభినందించారు. తోటి ఉద్యోగులకు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

కనేకల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండల తహసిల్దార్ కార్యాల యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలును ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ పి.రజాక్ వలీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.అంతరం ఎస్సై దుగ్గిరెడ్డి పోలీస్ బృందంతో, జాతీయ జెండాకు వందనం చేసి, అనంతరం మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ ప్రభుత్వ సంస్థల కార్యాలయాలలో, గ్రామ సచివాలయంలో ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, అమరులను గుర్తు చేసుకుంటూ ప్రసంగించారు. ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితమే నేటి మన స్వాతంత్ర్య సంబరమన్నారు. ఈ కార్యక్రమం కి, ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,ఎంపీడీవో. డి శ్రీనివాసులు, గ్రామ సర్పంచులు, వైయస్సార్సీపి నాయకులు, కన్వీనర్లు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది, మండలంలో ఆదర్శ పాఠశాలలో ఘనంగా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, కనేకల్ ఎస్ బి ఐ బ్యాంకు వారు పిల్లలకు క్రీడ సామాగ్రి, అందజేశారు, ప్రధాన ఉపాధ్యాయుడు, మరియు వారి బృందం, బ్యాంకు మేనేజర్ కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి వారి సంతోషాన్ని పంచుకున్నారు. బ్యాంక్ వారికి క్రీడ సామాగ్రి , ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కనేకల్ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్న స్వాతంత్ర వేడుకలు ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి, ఎం గౌస్ పీరా, సహకార్యదర్శి, ఎం శర్మ వల్లి, జాతీయ నాయకులకు, పూలు మాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

రాప్తాడు సీపీఐ కాలనీలో..

విశాలాంధ్ర-రాప్తాడు: సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఎం.చలపతి, మౌలాలి, ఎస్.బాషా, నారాయణస్వామి, టోపీసాబ్, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

యాడికిలో..

విశాలాంధ్ర-యాడికి: తాహసిల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో లక్ష్మీ నారాయణ , స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యాలయంలో వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఈఓ ఎర్రిస్వామి, సర్పంచ్ పందు అనురాధ, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్,వెలుగు కార్యాల యంలో ఏపీఎం చంద్రశేఖర్, బిజెపి మండలాధ్యక్షుడు పొట్టి గంగాధర్, జనసేన మండల అధ్యక్షుడు కోడి సునీల్, అగాపే అనాథాశ్రమంలో బత్తల ప్రసాద్, పలుప్రభుత్వ, ప్రైవేట్, కార్యాలయాలు, పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 16, ఆగస్టు 2023

బీజేపీ కబంధ హస్తాల్లో నలిగిపోతున్న భరతమాత

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: 9 ఏళ్ళుగా భారత దేశం బీజేపీ ఆర్ఎస్ఎస్ కబంధ హస్తాల్లో నలిగిపోతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళ వారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ సహా రవీంద్ర నాథ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అతి చిన్న వయసులోనే స్వాతంత్ర సమర యోధులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ , నేతాజీ సుభాష్ చంద్రబోస్ , చంద్ర శేఖర్ ఆజాద్ లు బానిస సంకెళ్ళ విముక్తి కోసం అసువులు బాసారని, వారి ఆశయాల సాధనకు సీపీఐ అనునిత్యం కృషి చేస్తోందని, ప్రజలను చైతన్య పరిచే దిశగా దేశాన్ని రక్షించుకుందాం, రాష్ట్రాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో రాష్ట్రమంతా బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు, దాడులు విపరీతంగా పెరిగిపోయాయని, మణిపూర్ మారణ కాండ నిదర్శనమని ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజా రెడ్డి, లింగమయ్య, రమణ,రాజేష్ గౌడ్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ రామంజినేయులు, నగర సహాయ కార్యదర్శి అల్లిపీర,కార్యవర్గ సభ్యులు రజాక్, చాంద్ బాష, గాదిలింగ, సుందర్ రాజు, ఎల్లుట్ల. నారాయణ స్వామి,నాయకులు పెనక చర్ల బాలయ్య,శ్రీనివాసులు,కృష్ణుడు, ఎపి మహిళా సమాఖ్య జానకి తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని ప్రతిఒక్కరూ పెంపొందించుకోవాలి

మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ చైర్మన్. కాచర్ల లక్ష్మి

విశాలాంధ్ర-ధర్మవరం: దేశభక్తిని ప్రతి ఒక్కరూ పెంపొందించు కోవాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణములోని మునిసిపల్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వార్డు కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు, కోఆప్షన్ నెంబర్లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది, నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశం అభివృద్ధి బాటలో నడుస్తోందని, ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి బాటలో అన్ని రాష్ట్రాల కన్నా ముందంజలో ఉందన్నారు. పట్టణ అభివృద్ధికి తాను నిరంతర ప్రక్రియగా అభివృద్ధి బాటలో నడిపిస్తారని తెలిపారు.. పట్టణ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు కౌన్సిలర్ల ద్వారా తెలుసుకొని, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నల ద్వారా వేగవంతంగా పరిష్కరించే దిశలో తాను కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఆఫీసులో ఉత్తమ సేవలు అందించిన వారందరినీ కూడా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షేక్ శంషాద్ బేగం, కో ఆప్షన్ నెంబర్లు, వార్డు కౌన్సిలర్లు, మునిసిపల్ ఆఫీస్ మేనేజర్ ఆనంద్ పాల్గొన్నారు.

పోలీస్ గ్రౌండ్‌లో రెపరెపలాడిన జెండా

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి లో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఉదయం 09:02 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మరియు రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం చేసారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి స్వీకరించారు.అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రగతిని మంత్రి చదివి వినిపించారు. అనంతరం వివిధ శాఖ శకటాలను అధికారులు ప్రదర్శించారు. వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, హుడా కార్యాలయం, ఆర్టీసీ కార్యాలయం అన్ని కార్యాలయాలను జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ వేడుకలలో పాల్గొన్న ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎంపీ గోరంట్ల మాధవ, శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి , శంకర్ నారాయణ, పుట్టపర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఓబులపతి, జిల్లా వ్యవసాయ శాఖ మండల చైర్మన్ రమణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి : పుట్టపర్తి లో 77వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా అట్టహాసంగా జరిగాయి. పోలీస్ మైదానంలో జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ' గుమ్మనూరు జయరాం హాజరై జాతీయ పతా కావిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందన స్వీకరించారు. అంతకుముందు ఎస్పీ ,కలెక్టర్ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, పెనుగొండ ఎమ్మెల్యే శంకరనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, చైర్మన్ తుంగ ఓబుళపతి , పుడా చైర్మన్ లక్ష్మీ నరసమ్మ, అగ్రి బోర్డ్ చైర్మన్ ఏవి రమణారెడ్డి, జిల్లా అధికారులు, అవార్డు గ్రహీతలు విద్యార్థులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి ప్రగతిపై ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన, మరియు వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల ద్వారా దేశభక్తిని పెంపొందించుకునే విధంగా సాంస్కృతి కార్యక్రమాలు, పోలీస్ డాగ్ రాకీ భద్రత చర్యల విన్యాసం తదితర కార్యక్రమాలలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖ, మత్స్యశాఖ, వ్యవసాయం, ఏపీఎంఐపీ ఉద్యానశాఖ, చేనేత, అగ్నిమాపక ,డి ఆర్ డి ఏ, మెప్మా, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమం, అటవీ, పశుసంవర్ధక శాఖలు స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఇందులో మొదటి ఉత్తమ స్టాల్ గా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిక కాగా రెండవ స్థాయిలో వ్యవసాయం, మూడవ స్థాయిలో ఉద్యాన శాఖలు ఎంపికయ్యాయి. శకటాలకు సంబంధించి మొదటి ఉత్తమ సకటంగా డి ఆర్ డి ఏ ఎంపిక కాగా, ద్వితీయ స్థానం వ్యవసాయ శాఖ తృతీయ స్థానం హౌసింగ్ నాలుగవ స్థానంలో దిశా- పోలీసు ఐదవ స్థానంలో విద్యాశాఖకు చెందిన శకటం ఎంపికయ్యాయి. అలాగే ఉద్యాన శాఖ- ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 2 01 మంది అర్హులైన రైతు లబ్దిదారులకు రూ.174 లక్షల విలువచేసే డ్రిప్ మరియు స్ప్రింకర్ల పరికరాలను రూ. 127 లక్షల సబ్సిడీతో మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. చివరిగా మైదానంలో జాతీయ గేయాలాపన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఏ .ఎస్ పి.విష్ణు, డీఎస్పీ రవీందర్ రెడ్డి,డిఆర్ఓ కొండయ్య, పెరేడ్ కమాండర్ జక్కం విజయ్ కుమార్, ప్లాటూన్ కమాండర్లు ప్రదీప్ సింగ్, ప్రసాద్ వెంకటేశ్వరరావు, హెూంగార్డ్స్ కమాండర్ గోపాల్ నాయక్, ప్రియాంక, ఎన్సిసి ప్లాటు కమాండర్ హరి, ఎన్సిసి బాలికల ప్లాటూన్ కమాండర్ కృష్ణప్రియ, డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్లాటు కమాండర్ వీరనారక్క, భారత్ స్కౌట్స్ ప్లాట్ ఒన్ కమాండర్ హర్షవర్ధన్ రెడ్డి, పోలీస్ బ్యాండ్ పార్టీ ప్రసాద్ బృందం , పుట్టపర్తి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు, ధర్మవరం కు చెందిన జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల కదిరి, బుక్కపట్నం డైట్ విద్యార్థులు, శ్రీ లలిత నాట్యమండలి ధర్మవరం చిన్నారుల సాంస్కృతిక బృందాలు తదితరులు పాల్గొన్నారు.

సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని, భారతదేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్డీవో తిప్పే నాయక్ పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మనం చేసే వృత్తి ప్రజలకు పూర్తి న్యాయం చేసే విధంగా ఉండాలని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 31 మందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఏవో కతిజున్ కుప్రా, ధర్మవరం తాసిల్దార్ యుగేశ్వరీ దేవి, అన్ని మండలాల సర్వేయర్లు, ఆర్ ఐ లు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలం కేంద్రంలో మండల పరిషత్ కార్యా లయంలో . తాసిల్దార్ పోలీస్‌స్టేషన్ వివిధ ప్రభుత్వ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ముఖ్య అతిథిగా ఎంపీపీ పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలపైన మరియు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో మువ్వన్నెల జాతీయ పతాకమును ఎగరవేశారు. తాసిల్దార్ ఆఫీసులో తాహసిల్దార్ నాగేందర్, ఎంపీడీవో ఆఫీసులో ఎంపీపీ గొడ్డు మరి ఆదినారాయణ యాదవ్, పోలీస్ స్టేషన్లో ముదిగుబ్బ ఇన్స్పెక్టర్ సీఐ ఆరోహణరావు, ఎస్సై హేమంత్ కుమార్ ఆయా శాఖల అధికారులు ఆఫీసుల దగ్గర మువ్వన్నెల జాతి య పథకాన్ని ఎగరవేశారు.వైసీపీ కార్యాలయంలో మండల వైకాపా ఇన్‌చార్జి కందుకూరు నారాయణరెడ్డి సర్పంచ్ చంద్రా యుడు, లక్ష్మీదేవి, కార్యకర్తలు పార్టీ ఆఫీసులోజాతీయ పతాక జెండా ఎగరవేశారు. పిల్లలకు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాలలో తాహసిల్దార్ నాగేందర్, ముదిగుబ్బఇంచార్జ్ సీఐ ఆరోహణరావు, ఎస్సై హేమంత్ కుమార్, మండల వైకాపా ఇంచార్జ్ ఇందుకూరు నారాయణరెడ్డి, ఎంపీపీ గొడ్డు మరి ఆదినారాయణ యాదవ పాల్గొన్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థులు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల సాధన ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో హెచ్ఎం సీతాపతి జెండా ఆవిష్కరించగా, ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ అధికారి సురోత్తమరావు తో పాటు హనుమంతరావు పాల్గొన్నారు. యశోద పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుల నడుమ నిర్వహించుకున్నారు. డైరెక్టర్ రవీంద్ర పృథ్వీరాజ్ లో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య నేటి విద్యార్థులకు ఎంతో అవసరమని తెలిపారు. బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాంప్రసాద్ మాజీ కౌన్సిలర్ బీరే ఎర్రి స్వామి పాఠశాల కమిటీ చైర్మన్ భైమూతక రమణ, యుగంధర్, వైస్ చైర్మన్ సూర్జహాన్ల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కౌన్సిలర్ నీలూరి వెంకటరాముడు, పాఠశాల చైర్మన్లు జాతీయ జెండాను ఎగురవేసి , విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.

వాడవాడలా రెపరెపలాడిన మువ్వెన్నల జెండా

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: కొడికొండ చెక్ పోస్ట్ లో మంగళవారం ఆటో యూనియన్ కార్మికులు, సిపిఐ రైతు సంఘం నాయకుడు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం సాధించి,సామ్రాజ్యవాదుల చెర నుంచి భారతమాతకు విముక్తి,కల్పించిన చారిత్రాత్మ కరోజు ఆగష్టు15, స్వాతంత్ర్యం, కొరకు ప్రాణాలర్పించిన సమర యోధుల, అమరవీరుల ఘనతను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి, జయ చంద్రారెడ్డి, బాలచంద్ర, నాగిరెడ్డి, అశ్వత్తా, నాగేష్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో మంగళవారం ఉదయం అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పోరాటాల ద్వారా భారత దేశానికి వచ్చిన స్వాతంత్ర్యం గురించి వివరించారు. లేపాక్షి లోని ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు గోవర్ధన్ బాబు ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం ఘనంగా జరిగింది. మండల పరిషత్. కార్యాయంలో ఎంపిపి వెంకటరత్నమ్మ, తాసిల్దార్ బాబు, ఎంపీడీవో నరసింహ నాయుడు, ఎస్ఐ మునీర్ అహ్మద్, అంబేద్కర్ గురుకుల పాఠశాల, మహాత్మ జ్యోతిబా గురుకుల పాఠశాల, సిరివరంలో సర్పంచ్ నేత్రావతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు.

ఉత్తమ ఎస్ఐగా లింగన్న..

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఉత్తమ ఎస్ఐగా లింగన్న పుట్టపర్తి లో జరిగిన 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి గుమ్మనూరు జయరాం కలెక్టర్ అరుణ్ బాబు ఎస్పీ మాధవరెడ్డి చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో కృషి చేసినందున ఈ అవార్డుకు ఎంపిక అయ్యారు. వి ఏఏ గా రెడ్డప్పకు జిల్లా స్థాయి అవార్డు ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

త్యాగధనుల స్ఫూర్తిని స్మరిద్దాం.. జడ్జి

విశాలాంధ్ర-పుట్టపర్తి : త్యాగధనుల స్ఫూర్తిని నిత్యం మననం చేసుకుంటూ వారి ఆదర్శాలను పాటించడమే జాతీయతాభావా నికి సోపానమని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు.. మంగళవారం స్వాతంత్ర్యవేడుకలను పురస్కరించుకొని కోర్టు ప్రాంగణంలో మువ్వన్నెల జెండాను ఎగుర వేసారు. మహనీయులు ప్రాణాలొడ్డి మనకు స్వేచ్ఛా స్వాతంత్రం ప్రసాదించారని వివరించారు. నేటికి సరిహద్దులో రక్షణ దళాల నిరంతర నిఘా అంకితభావ విధుల మూలంగానే వేడుకలను జరుపుకుంటున్నా మని శ్లాఘించారు. పుట్టపర్తి బార్ అసోసి యేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో న్యాయ వాదులు వెంకటరమనప్ప రహమాన్ ఎన్ శ్రీనివాసులు రాజేంద్రప్రసాద్ రెడ్డి లెక్కల యదుభూషన్ ప్రసాద్ తలమర్ల హరికృష్ణ నాగేంద్ర, కొత్త చెరువు బి.కృష్ణమూర్తి భారతి చల్లా శేఖర్ లెక్కల కృష్ణప్రసాద్ ఇందిర సతీష్ రెడ్డి, నాగార్జున శ్రీనివాసులు మౌనిక మహేష్ బిందు మహేశ్వరి పాల్గొన్నారు.

తేదేపా కార్యాలయంలో..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ తెదేపా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా పతాకావిష్కరణ చేసి ప్రజలందరికీ 77వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేసారు, టీడీపీ నాయ కులకు, కార్యకర్తలకు స్వీట్లు అందజేసారు. ప్రతిఒక్కరిలో స్వాతంత్ర పోరాట ప్రతిమ ఉండాలని తెలిపారు.

జెండావిష్కరణ చేసిన ఎమ్మెల్యే..

విశాలాంధ్ర-పెనుకొండ: పేనుకొండ నగర పంచాయతీ కార్యాలయం నందు మంగళవారం భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు శంకర్ నారాయణ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ చేసి అనంతరం దేశ నాయకుల పోరాట పటిమను తెలియజేస్తూ మొక్కలు నాటి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ..

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద మూడు రంగుల జెండాను ఎగరవేశారు. డీఈవో కార్యాలయం వద్ద డీఈవో మీనాక్షి, తాహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రామాంజనేయరెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో నటరాజు, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ రాగిరి రామయ్య, ఎస్సై లింగన్న, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు, కార్యదర్శి గోపాల్, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి కె జయరాం, జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ చంద్రమౌళి, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ జై చంద్ర, ఆర్టిటి కార్యాలయం వద్ద ఏటిఎల్ సుధాకర్, ఈ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

జాతీయ నాయకుల సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-బత్తలపల్లి: 77వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణిరెడ్డి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీహర్ష, లైబ్రరీలో రాజేశ్వరి, దంపెట్ల సచివాలయం వద్ద స్థానిక సర్పంచ్ చల్లా కరుణాకర్ నాయుడు, తమ్మాపురం సచివాలయం వద్ద జయచంద్రరెడ్డి, విజ్ఞాన భారతి విద్యాలయం వద్ద పాఠశాల కరస్పాండెంట్ మున్నంగి వెంకటకృష్ణ, ప్రిన్సిపాల్ కవిత, జ్యోతి పాఠశాలలో కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ, విజేత పాఠశాలలో వెంకట రాముడు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద ఆయా అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.

నిస్వార్థ సేవకు అరుదైన గౌరవం

విశాలాంధ్ర-గోరంట్ల: విధి నిర్వహణలో నిస్వార్థ సేవ కు అరుదైన గౌరవం లభించింది, 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉత్తమ సేవలకుగాను ఉత్తమ ప్రశంసాపత్రములు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ వి. మాధవ రెడ్డి సమక్షంలో మరియు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు,మంత్రి గుమ్మనూరు జయరామ్ చేతుల మీదుగా పెనుగొండ డిఎస్పి హుసేన్ పీరా, గోరంట్ల పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బరాయుడు,ఏఎస్ఐ ధనంజయ రెడ్డి, కానిస్టేబుల్ జి. వెంకటేష్ లు మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలోని శిరసాని హిల్స్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో అందుకున్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు

విశాలాంధ్ర -బత్తలపల్లి: పంద్రాగస్టు వేడుకలు బత్తలపల్లిలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహ హమాలి యూనియన్ కార్యాలయ ఆవరణంలో జాతీయ జెండాను ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, మండల సిపిఐ కార్యదర్శి బండల గోగుల వెంకటేష్ తదితరులు పాల్గొని జెండాను ఎగురవేశారు. ఎంతోమంది ప్రాణాలు సైతం త్యాగం చేయడంతోనే మనకు స్వతంత్రం వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో సిపిఐ సహాయ కార్యదర్శి గుండాల ఓబులేసు, అక్కిం మహేష్, పృద్వి, నరసింహులు, మేస్త్రి పెద్దన్న,మహేష్, బద్రి రామాంజనేయులు, గణేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో శ్రీకృష్ణ దేవ రాయ కాలనీలో ఏఐటి యు సి నాయకులు కిష్టప్ప చేతుల మీదుగా జాతీయ పతాకం ఆవిష్కరించడం జరిగింది. ముఖ్య అతిథులుగా సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు సంఘం నాయకులు మల్లికార్జున పట్టణ కార్యదర్శి వెంకటేషులు, కాలనీవాసులు తదితరులు పాల్గొని స్వాతంత్ర పోరాటంలో భాగస్వామి అయిన చరిత్ర సిపిఐ కమ్యూనిస్టు పార్టీ ఉందని శ్రీరాములు కొనియాడారు.

మహనీయుల ప్రాణ త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-పెనుకొండ: పేనుకొండ నగర పంచాయతీలోని అమరవీరుల స్మృతి వనం దగ్గర 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అమరవీరుల త్యాగాల వల్లే స్వాతంత్రోద్యమ ఫలాలను అనుభవించగలుగుతున్నామని రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని స్వాతంత్ర అమరవీరుల స్మృతి వనంలో వేడుకల్లో పొగాకు రామచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత గాంధీ మహాత్మ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జాతీయజెండా రెపరెపలు



విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలో, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాల యాలలో, పాఠశాలలలో, స్థానిక పోలీస్ స్టేషన్ లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ వెంకటరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అమడగూరు ప్రాథమిక పాఠశాల చైర్మన్ సోమగట్టు లక్ష్మీపతి, ఆర్. ఐ. ఈశ్వరయ్య, రెవెన్యూ సిబ్బంది, ఎం.పి.డి.ఒ.మునెప్ప, సిబ్బంది, వెలుగు గోపాల్, ఏపీఓ అమరావతి, పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కోర్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పెనుకొండ: కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగరవేస్తూ జెండాకు భరతమాతకు వందనాలు సమర్పిస్తున్న పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ రావు మరియు జూనియర్స్ సివిల్ జడ్జి ఫసాలా ముజీబ్ మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు కోర్ట్ ఉద్యోగులు మరియు న్యాయవాదుల సహాయకులు పాల్గొన్నారు.

మర్రిమేకలపల్లిలో చీని చెట్లు నరికివేత

విశాలాంధ్ర-బత్తలపల్లి: కర్షకులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన చీనీ చెట్లను దుండుగలు మిషన్ తో కత్తిరించిన సంఘటన శ్రీ సత్య సాయి జిల్లా తాడిమర్రి మండలం మర్రిమేకలపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మల్లాగుండ్ల చిన్న గంగన్న బత్తలపల్లి మండలం గరిశనపల్లి రెవెన్యూ పొలంలో 5ఎకరాలలో 6 సంవత్సరాల క్రితం చీని పంటను సాగు చేశారు. పూత దశలో చెట్లు ఉన్నాయి. సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 24 చెట్లతోపాటు, తోటకు అమర్చిన బిందు సేద్యపు పరికరాలను కూడా మిషన్ తో కత్తిరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీహర్ష పేర్కొన్నారు.

కఠినంగా శిక్షించండి.. చేతికొచ్చే సమయంలో దుండగులు చీనీ చెట్లను కత్తిరించే వారిని కఠినంగా శిక్షించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కమతం కాటమయ్య డిమాండ్ చేశారు. చీని చెట్లు నరికి వేసిన విషయం తెలుసుకొని బత్తలపల్లి సిపిఐ మండల కార్యదర్శి వెంకటేషు తదితరులు వెళ్లి పరిశీలించారు. పేద రైతులను రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగులు సేవతో కూడిన విధులు నిర్వర్తించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఉద్యోగస్తులు సేవతో కూడిన విధులు నిర్వర్తించినప్పుడు, ప్రభుత్వానికి, కార్యాలయమునకు, మంచి గుర్తింపు లభిస్తుందని ఎంపీడీవో సౌజన్యకుమారి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం లో స్వాతంత్ర దినోత్సవ సంబరాలను మండల అధ్యక్షులు గిలక రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. నా భూమి- నా దేశం, తదితర కార్యక్రమాలలో ప్రతిభ ఘనపరిచిన పంచాయితీ కార్యదర్శులకు, సచివా లయ సిబ్బందికి, ఉపాధి హామీ సిబ్బందికి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి, మండల అధ్యక్షులు చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. విదేశీ విద్యను అభ్యసించడానికి ఎంపికైన ఫీల్డ్ అసిస్టెంట్ నరసిం హులు కుమార్తె హాసిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డి మమతా దేవి, ఏవో. నబి రసూల్,సీనియర్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి,ఏపీఓ అనిల్, మండల నాయకులు, సంఘాలప్ప పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర-యాడికి: యాడికి గ్రామపంచాయతీ 19వ వార్డు ఉప ఎన్నికకు తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి రొక్కరుకల శివ కేశవ్ తరపున పిన్నేపల్లి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు,టిడిపి సీనియర్ నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు గండికోట లక్ష్మణ్ తదితరులు కలసి టిడిపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని మంగళవారం ప్రచారాన్ని ముమ్మరం చేశారు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేపాక్షి ఎస్ఐకు జిల్లా ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-లేపాక్షి: పుట్టపర్తిలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని లేపాక్షి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునీర్ అహమ్మద్ ఎస్పీ మాధవరెడ్డి చేతులు మీదుగా జిల్లా ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందుకున్నారు. పశువైద్య అధికారిని హేమలత, లేపాక్షికి చెందిన డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ రఘునాథ్. కానిస్టేబుల్ నాగార్జునలు ఉత్తమ అవార్డులను ఇంచార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, కలెక్టర్ అరుణ్ బాబు ఇచ్చారు.

రోటరీ క్లబ్ సేవలు అనన్యమైనవి : ఆర్డీఓ

విశాలాంధ్ర-ధర్మవరం: రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అనన్యమైనవని ఆర్డీవో తిప్పే నాయక్ పేర్కొన్నారు. పట్టణం లోని కాయగూరల మార్కెట్ వద్ద గల రోటరీ క్లబ్ పార్కులో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. అమరులను స్ఫూర్తిగా తీసు కొని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. అనంతరం పార్కు అభివృద్ధి కమిటీ, రోటరీ క్లబ్ వారు ఆర్డీవో తిప్పే నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ పార్క్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రత్నశేఖర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి జయ సింహ, రోటరీ క్లబ్ కార్యదర్శి నాగభూషణం కోశాధికారి సుదర్శన్ గుప్తా, నరేందర్ రెడ్డి, కొండయ్య, పెద్దారెడ్డి, జయచంద్ర, హరినాథ్, మనోహర్ గుప్తా, శివయ్య, గూండా దాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ జిల్లా అధికారిగా డీఈఓ

విశాలాంధ్ర-కొత్తచెరువు: డీఈఓ మీనాక్షి జిల్లా ఉత్తమ విద్యాశాఖ అధికారిగా ఎంపిక కావడంతో మంగళవారం పుట్టపర్తిలో జిల్లా ఇంచార్జ్ మంత్రి కుమ్మనూరు జయరాం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పాఠశాల అభివృద్ధికి నాడు నేడు పనులు వేగవంతంగా చేపించినందున, విద్యార్థులకు ప్రభుత్వ పథకాలను వారికి సక్రమంగా అందే విధంగా చేపట్టారు. అంకితభావంతో విధులు నిర్వహించినందున తమకు అవార్డు వచ్చిందని తెలిపారు. ఏడిలు నాగరాజు, రామకృష్ణ సిబ్బంది వర్షం వ్యక్తం చేశారు.